మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 పేజీలు 8



# రైతుల పాలిట రాబందులు

- చేతులు తడపనిదే మంజూరు కాని ఎల్‌టీ, క్రాప్ లోన్లు
- నచ్చిన వారికి ఆగమేఘాల మీద రుణాలు... నచ్చని రైతులకు రాజకీయ రంగు
- ఎల్‌టీ లోన్ల ఇన్సూరెన్స్‌ల పేరిట కోట్ల రూపాయలు స్వాహా?
- షేర్ల డబ్బులకు లెక్కలేదు
- 30 ఏళ్లుగా సొసైటీలోనే మకాం..
- రైతుల ఆస్తులు కరిగిపోయాయి... వారి ఆస్తులు పెరిగిపోయాయి...
- అక్రమ సంపాదన కోసం రెండు సీఈవో పోస్టులు క్రియేటివ్
- మండలాన్ని రెండుగా చీల్చిన వైనం
- వరి కొనుగోళ్లలో గోల్ మాల్ ... యూరియా విక్రయాల్లో అక్రమాలు
- కోట్ల కొద్ది అక్రమ డబ్బులతో వనపర్తి, కొత్తకోట, హైదరాబాద్‌లలో ఫైనాన్స్ కంపెనీలు

**పెద్దమందడి, మేజర్ న్యూస్:** పెద్దమందడి మండలంలో రైతుల కోసం ఏర్పడిన ఓ సొసైటీలో ఇద్దరు అధికారులు రైతుల పాలిట రాబందులుగా తయారయ్యారు. గత 30 సంవత్సరాలుగా ఈ సొసైటీలోనే విధులు నిర్వహిస్తు రైతులను నట్టేట ముంచేస్తున్నారు. క్రాప్ లోన్లు, ఎల్‌టీ లోన్ల కోసం సొసైటీకి వెళ్లే రైతులు ముందే చేయి తడపనిదే లోన్లు మంజూరు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నచ్చిన రైతులకు అడిగినంతా ఇచ్చుకునే రైతులకు సంబంధిత అధికారులు నిబంధనలు అమలు చేయడం లేదు. నచ్చని రైతులకు ప్రశ్నించే వారికి నిబంధనల పేరుతో రాజకీయ రంగు వేసి కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గత ఎన్నికల ముందు అమ్మపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు ఎల్‌టీలోన్ల కోసం తమ పొలాలను తాకట్టు పెట్టి రుణాలు తీసుకునేందుకు వెళ్లి రైతులకు నిబంధనల పేరుతో లోన్లను తిరస్కరించారు. లాంగ్‌టర్మ్ లోన్లు (ఎల్‌టీ లోన్లు) కోసం రైతులు చెల్లించే ఇన్సూరెన్స్ పేరిట రైతుల నుండి ముందుగానే

మిగతా 2లో

# ఆర్‌ఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

- ప్రథమ చికిత్స కేంద్రాల్లో వైద్యాధికారుల తనిఖీలు
- నిబంధనలు పాటించని ప్రథమ చికిత్స కేంద్రాలు సీజ్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆర్‌ఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని.. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని వైద్యశాఖ అధికారులు హెచ్చరించారు. గురువారం కెటిదొడ్డి, నందిన్నె గ్రామాల్లోని ప్రథమ చికిత్స కేంద్రాల్లో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించారు. మత్తు ఇంజెక్షన్లకు ప్రజలను బానిసలు చేస్తున్నారు అంటూ.. ఒక పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ సంతోష్.. ప్రథమ చికిత్స కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా ఉప వైద్యాధికారి సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, జిల్లా వైద్య సిబ్బందితో ప్రథమ చికిత్స కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు తనిఖీల్లో ప్రథమ చికిత్స కేంద్రాల్లో పేషేంట్లను అడ్మిట్ చేసుకుని శిలెన్ బాటిల్స్ ఎక్కిస్తున్నట్లు గుర్తించామన్నారు. అదేవిధంగా పలు ఇంజెక్షను, మందులు స్వాధీనం చేసుకుని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో డీడీఎం రామాంజనేయులు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినెటర్లు శ్యామ్ సుందర్, మహ్మద్, ధరూర్ సూపర్వైజర్లు నర్సింహులు, సూర్య నాయక్ తదితరులు ఉన్నారు.





# మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి

- కోస్గి బహిరంగసభలో సిఎం రేవంత్ ప్రకటన
- నేడో, రేపో అధిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్
- కాంగ్రెస్‌లో చేరిన జీవన్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై తర్జన భర్జన



**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** భారత్ జోడో యాత్ర పేరిట కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన రెండవ విడత న్యాయ యాత్రకు స్ఫూర్తిగా తీసుకుని మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే డా॥ చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు యాత్ర చేపట్టారు. ఇప్పటికే లోక్‌సభ పార్టీలో అనేక నియోజకవర్గాల్లో యాత్ర చేపట్టి తామే అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చారు. ప్రస్తుతం ఈ యాత్ర కొనసాగుతుంది. ఆయా నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, డా॥ వంశీ చంద్‌కు మద్దతు పలుకుతు యాత్రను విజయవంతం చేస్తున్నారు. అయితే త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుండి నిన్నమొన్నటి వరకు వంశీతో పాటు మరో ఇద్దరు పేర్లు తెరపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త యువనాయకుడు మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్ తరపున ఆశావాహులుగా ఉన్నారు. సిఎం సోదరుడు తిరుపతి రెడ్డి ఫ్లెక్సీలు జిల్లా కేంద్రంలో దర్శనం ఇచ్చాయి. తిరుపతి రెడ్డి మిత్రబృందం పేరిట వెలిసిన పోస్టర్లు ఒక్కరోజు దర్శనం ఇచ్చి మరుసటి రోజు కనిపించకుండా పోయాయి. దీనికి కారణం తెలియాల్సింది. ఇదిలా ఉండగా బుధవారం కోస్గి పట్టణంలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట అనూహ్యంగా మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థిగా చల్లావంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొడంగల్ నియోజకవర్గం నుండి 50 వేల పై చిలుకు ఓట్లతో గెలిపించాలని కోరారు. దీంతో ఎట్టకేలకు ఎంపి అభ్యర్థి చల్లా అనే విషయం స్పష్టమైంది. ఇదిలా ఉండగా ప్రస్తుత మహబూబ్‌నగర్ ఎంపి టిఆర్‌యస్ నాయకుడు మన్నె శ్రీనివాస్ రెడ్డి సోదరుని కుమారుడు మన్నె జీవన్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్‌లోకి చేరారు. రాబోయే ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుండి పోటీ చేస్తారని విస్తృత ప్రచారం జరిగింది. జీవన్ రెడ్డి

మిగతా 2లో

# బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకర్లురుణాలు అందజేయాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ బ్యాంకర్లకు సూచించారు. గురు వారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లాలో యువతకు ఉన్నత విద్యా కై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తు కు మైలు రాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్‌లోన్‌లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని. ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ , పరిశ్రమలు, డిఆర్ డిఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్ధిదారులకు మంజూరు చేయాలనీ అదనపు కలెక్టర్ కోరారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలన్నారు ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అదనపు కలెక్టర్ అన్నారు.బ్యాంకులో దరఖాస్తులు పెండింగులో లేకుండా చూసుకోవాలని, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలకొకసారి లేనిచో రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద విరివిగా రుణాలు అందించాలన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకునే చేతివృత్తుల వారికి సత్వరమే రుణ సదుపాయం కల్పించాలని అన్నారు.

## రైతుల పాలిట రాబందులు

(మొదటిపేజీ తరువాయి)

కలెక్షన్ చేస్తూనే లోన్లు ఇచ్చే సమయంలో మళ్లీ ఇన్సూరెన్స్ డబ్బులను వసూళ్లు చేస్తున్నారు. రుణాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ బాండ్లు, ట్యాగ్ లు గానీ రైతులకు ఇవ్వడం లేదు. వాటి పేరుతో కోట్లకొద్ది రూపాయలను గత కొన్ని సంవత్సరాలుగా ఆ ఇద్దరు అధికారులు స్వాహ చేసినట్లు తెలుస్తుంది. ఇక క్రాప్ లోన్ల పేరిట వసూళ్లు చేసే షేర్ డబ్బుల గురించి లెక్కే లేకుండా పోయింది. క్రాప్ లోన్లు తిరిగి చెల్లించే సమయంలో ప్రభుత్వాలు రుణమాఫీ ఇచ్చే సమయంలో షేర్ డబ్బులను లెక్క చూపాలి కానీ ఆ లెక్క చూపకపోగా రైతులకు తిరిగి ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గత 30 సంవత్సరాలుగా పెద్దమందడి మండలంలో రైతుల ఆస్తులు ఐస్ ముక్కలా కరిగిపోగా వారి ఆస్తులు మాత్రం వందల రెట్లు పెరిగిపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమ సంపాదన కోసం మండలాన్ని రెండుగా చీల్చి కొన్ని గ్రామాలకు ఒకరు సీఈవోగా, మరికొన్ని గ్రామాలకు మరొకరు సీఈవోలుగా చెలామణి అవుతున్నారు. ఎక్కడైనా ఒక సంఘానికి ఒకరే సీఈవో ఉండడం సహజం. కానీ ఇక్కడ లంచాల కోసం ఇద్దరు సీఈవోలుగా అవతారెమెత్తినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం వరి కొనుగోలు చేసే సందర్భంలో వీరి పాత్ర కీలకంగా ఉన్నట్లు తెలుస్తుంది. నచ్చిన రైస్ మిల్లులకు నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో వరి ధాన్యం కేటాయించినట్లు తెలుస్తుంది. ఇది అటుంచితే జీవో ట్రక్ షీట్లను క్రియేట్ చేసి బినామి రైతుల పేర్లతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోయిన కొనుగోలు చేసినట్లుగా తప్పుడు రికార్డులు సృష్టించి లక్షల రూపాయలను ప్రతి ఆరు నెలలకు ఒకసారి వెనకేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అక్రమ సంపాదనతో వనపర్తి కొత్తకోట, హైదరాబాద్ ప్రాంతాలలో ఆ ఇద్దరు మిత్రులు కలిసి ఫైనాన్స్ కంపెనీలను ఏర్పాటు చేసినట్లు కూడా తెలుస్తుంది. యూరియా విక్రయాల్లో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఇటీవల జిల్లా కేంద్రంలో అధికారికి ఫిర్యాదు చేయగా సంఘంలో విచారణ జరిపి కొంతడబ్బును రికవరీ చేసినట్లు కూడా తెలుస్తుంది.

## మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌లోకి చేరడంతో ఎంపి శ్రీనివాస్ రెడ్డి కూడా అధికార కాంగ్రెస్ పార్టీలో చేరవచ్చు అని పుకార్లు సికార్లు చేశాయి. అయితే చల్లా వంశీచంద్‌రెడ్డి అభ్యర్థిత్వానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని నాయకులు ప్రజా ప్రతినిధులు సానుకులంగా స్పందించడంతో దాదాపు ఆయన అభ్యర్థిత్వం ఖారారు అయినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ అధిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్ లభించడంతోనే చల్లా ఆయా నియోజకవర్గాల్లో పాలమూరు న్యాయ యాత్ర చేస్తున్నారు అని పలువురు పేర్కొంటున్నారు. నేడో, రేపో ఆయన పేరు ఖారారు చేస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరో ప్రక్క మన్నె జీవన్‌రెడ్డి రాజకీయ భవిష్యత్‌పై తర్జన భర్జన పడుతున్నారు.

## ఆలయాం దర్శించుకున్న పుష్పగిరి పీఠాధిపతులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను గురువారం రోజు కడప జిల్లా పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి స్వాములు అమ్మవారి స్వామివారి ఆలయాలను దర్శించుకున్నారు. అంతకుముందు పీఠాధిపతికి ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఈవో పురేందర్ కుమార్లు ఆలయ ప్రధాన అర్చకుడు డిండిగల్ ఆనంద్ శర్మ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .రాత్రి ముందుగా జోగులాంబ దేవి అమ్మవారి కి పిఠాధిపతి ప్రత్యేకంగా హారతినిచ్చి భక్తులకు హారతిని అందుకునే విధంగా పూజలు నిర్వహించారు. స్వయంగా పిఠాధిపతి జోగులాంబ అమ్మవారికి మహా మంగళహారతిని ఇస్తుండడంతో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పిఠాధిపతి ఇచ్చే హారతిని ఒక పుణ్యం గా భావించి హారతి పూజలో భక్తులు పాల్గొన్నారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మహా మంగళ హారతి అనంతరం జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం గురించి భక్తులకు పుష్పగిరి పిఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి స్వాములు భక్తులకు అమ్మవారి ఆలయంలో చక్కగా వివరించారు. 18 శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీలోని ఈ ప్రాంతంలో ఈ పుణ్యక్షేత్రంలో వెలసి ఉండడం ఇక్కడి ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యఫలమేనని అన్నారు. ప్రతిభక్తుడు జోగులాంబ అమ్మవారిని బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుంటే ఎంతో పుణ్యా ఫొలం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు వెంకటనారాయణ రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భూలక్ష్మి చెన్నకేశవ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలో శ్రీ భూలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు (గద్వాల జాతర) సందర్భంగా వేదబ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. శ్రీ భూలక్ష్మిచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు (గద్వాల జాతర ) ఘనంగా జరుగుతాయని, వివిధ ప్రాంతాల నుంచి కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్, ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం కల్పించాలని కోరారు. స్వామివారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ అన్ని రంగంలో అభివృద్ధి చెందాలని, రైతులకు సకాలంలో వర్షాలు కురిసే పంటలు మంచిగా పండి గిట్టుబాటు ధరలు రావాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

## విద్యార్థులు పదిలోఉత్తమ ఫలితాలు సాధించాలి

### - జిల్లా ఉపసంచాలకులు ఎస్సీ డిడి వి. పాండు కుమార్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** జరగబోవు వార్షిక పరీక్షల్లో 10 విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఉపాసంచాలకులు ఎస్సీ. డీడీ .వి. పాండు కుమార్. తెలిపారు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో హెచ్ డబ్ల్యు ఓ తుర్యా నంద్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ క్వషన్ పేపర్లను అందజేశారు విద్యార్థులందరికీ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో భయం వీడి చదువుకోవాలన్నారు వార్షిక పరీక్షలలో విద్యార్థులు 9.5 సాధించిన వారికి కార్పొరేట్ కాలేజీల్లో సీటు రావడం జరుగుతుందన్నారు విద్యార్థులకు ప్రభుత్వము సాంఘిక సంక్షేమ హాస్టల్లో అన్ని వసతులు కల్పించి నాణ్యమైన విద్యతోపాటు భోజనం కూడా అందించడము జరుగుతుందన్నారు విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేస్తే దేనికి కూడా పనికిరాకుండా పోతారని దీపం ఉన్నప్పుడే చక్కదిద్దుకోవాలని ఆయన తెలిపారు అంతకుముందు ఎస్సీ హాస్టల్ వార్డెన్ తుర్యానంద్ మాట్లాడుతూ జిల్లా ఉపసంచాలకులు ఎస్ సి. డి డి .వి. పాండు కుమార్ ఇచ్చిన నిబంధనలను తూచా తప్పకుండా పదిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చెందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వార్షిక పరీక్షలు రాయాలి

### - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. వార్షిక పరీక్షలు అనగానే భయపడాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థులకు ప్రేరణ, పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. అన్ని సబ్జెక్టులపై నిపుణులతో ప్రేరణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరై విద్యార్థులకు పరీక్షల పట్ల మానసిక సంసిద్ధత ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే అనవసర ఆందోళన పడుతుంటారని, దీంతో పరీక్ష రాసే సమయంలో చదువుకున్నది మరచిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల భయాన్ని వీడి చదువుకున్న వాటిని బాగా రాసేవిధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. తద్వారా పదో తరగతిలో మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులందరూ బోర్డు పరీక్షల్లో పదికి పది పాయింట్లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, డిటిడిఓ ఎం శ్రీనివాసులు, అధికారులు రవీంద్ర ధీర, ఉపాధ్యాయ నిపుణులు శ్రీనివాసులు, నాగరాజు, గోవర్ధన్, మధుసూదన్, శ్రీనివాసమూర్తి, పాల్గొన్నారు.

## లక్ష్యం పెట్టుకొని చదువుకోవాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదువు సాగించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. గిరిజన విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సు లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే సమయంలో సెల్ ఫోన్.. సినిమాలు వంటి అంశాలపై దృష్టి పెట్టవద్దని కోరారు. చదువుకునే పిల్లలకు తల్లితండ్రులు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని కోరారు. చాలా మంది సామజిక మాధ్యమాలు, సెల్ ఫోన్ లో ఆట లపై దృష్టి సారించి చదువుని నిర్లక్ష్యం చేస్తున్నారని చేప్పారు. సినిమాలు, టీవీ , సెల్ ఫోన్ కి చదువుకునే సమయం లో దూరం పెడితే అనుకున్నా లక్ష్యం చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇతర పిల్లలతో తలిదండ్రులు వారి పిల్లలను పోల్చవద్దని, వారిలో ఉన్న ఆసక్తి గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. పెద్దగా అయిన తరువాత తల్లిదండ్రులని జాగ్రత్తగా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. చాలా మంది చదివించి ఉన్నత స్థానాలకు తీసుకువచ్చిన తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసి అనాథ ఆశ్రమాలలో పెడుతున్నారని, ఎవరు ఇలా చేయవద్దని చెప్పారు. పది మందికి సహాయ పడటం తో పాటు సహాయం చేసిన వారిని మరిచిపోవద్దని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్న మహబూబ్ నగర్ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తామని తెలిపారు. అబద్దలు.. అసత్య ప్రచారాలు ఒకసారే జనం నమ్ముతారు.. తరువాత నిజం తెలుసుకొని మా వెంట ఉంటారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమం లో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

### - వరి పంటలను పరిశీలించిన ఏఓ నాగార్జునరెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్:** పంటలకు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం మండలలోని సురాపూర్ శివారులో గల వరి పంటలను పరిశీలించి చీడపీడల నివారణకు రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వరిసాగు 2450 ఎకరాలలో ఉందని తెలిపారు. ప్రస్తుతం పిలకలు దశలో ఉన్నది. వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువ ఉన్నందున సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు ఎకరాకు యూరియ 35కిలోలు మరియు కర్తాఫ్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 5కిలోలు చొప్పున చల్లుకోవాలన్నారు. పంటలకు చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఏఈఓలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంటలకు సోకే తెగులు నివారణకు ఇస్తున్న సూచనలు రైతులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చిన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డిపల్లి పాఠశాల సందర్శన



**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు సులభపద్ధతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. మండలంలోని కేతేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు, పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు విద్యార్థులకు నాణ్యతలతో రుచికరంగా మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వంట ఏజెన్సీలకు ఆదేశించారు, కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పని కల్పిస్తాం : ఎంపీడీవో కోటేశ్వర్



**పానగల్, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాలలో మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పించడం జరుగుతుందని పానగల్ ఎంపీడీవో కోటేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం తండాను ఆయన గురువారం సందర్శించారు, తండాలో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న ఫీడర్ ఛానల్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు, ఉపాధి పనులకు వచ్చామా వెళ్ళామా అన్నట్లు కాకుండా కూలీలు ఇష్టంతో పనిచేయాలని చేసిన పనికి తగ్గట్లుగానే కూలీ డబ్బులు వస్తాయని అవగాహన కల్పించారు, పనులకు హాజరయ్యే కూలీల వివరాలను మస్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కూలీ పనికి రాని వారికి హాజరు వేసినట్లు తెలిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని ఆయన పరిశీలించారు, కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రఘురాం స్థానిక పంచాయతీ కార్యదర్శి బొజ్జ నాయక్ ఉన్నారు.

# వికలాంగుల అభ్యున్నతికి కృషి చేయండి

### - జిల్లా వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కందనూలు నిరంజన్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మెజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లాకు కొత్తగా వచ్చిన వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరిని జిల్లా వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఐడిఓసి లోని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు వికలాంగుల అభివృద్ధి, అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా జిల్లాల్లో వికలాంగుల నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని బ్యాక్లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ వచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని కోరారు. వికలాంగులకు జీవనోపాధి కొరకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా లోన్లు మంజూరయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. త్రీవీలర్ మోటార్స్ వెహికల్స్ త్వరగా అందజేయాలని ఉన్నత చదువులు చదువుతున్న వికలాంగుల విద్యార్థులు కొత్తవారికి కూడా అవకాశాలు కల్పించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవం అయిన డిసెంబర్ 3, లూయిస్ బ్రెయిలీ జనవరి 4 న నిర్వహించాల్సిన అంతర్జాతీయ దినోత్సవాలు ఇంతవరకు నిర్వహించినందున వాటిని నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా టౌన్ ప్రెసిడెంట్ భీమ్ సాగర్, సెక్రెటరీ బాలపిరు, జిల్లా నాయకులు రాము, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ హెూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని మేడికొండ చౌరస్తా దగ్గర గురువారం రోజున తొత్తినోని దొడ్డి గ్రామ మాజీ సర్పంచ్ మహేశ్వరి శివకుమార్ వారి వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్ ను అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు మరియు ఐజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకపురం రాముడు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభం చేశారు. సర్పంచ్ గా ప్రజలకు సేవ చేసి విరామం తీసుకున్న అనంతరం ప్రజలకు సేవ చేయడానికి నర్సింగ్ హెూమ్ ప్రారంభించి ప్రజాసేవకు అంకితం అవ్వబోతున్న మహేశ్వరి శివకుమార్ ను అభినందిస్తు ఆశీర్వదిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సింగల్ వెంట్ చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మాజీ గ్రంథాలయం చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి రంగారెడ్డి వాయిలాల సర్పంచులు ఎంపీటీసీలు రాముడన్న సైన్యం సభ్యులు, ఐజ పట్టణ ప్రజలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలాన అబుల్ కలాం అజాద్ వర్ధంతి



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన " మౌలాన అబుల్ కలాం అజాద్" వర్ధంతిం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలాన అయిబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ మాట్లాడుతూ మాలాన అబుల్ కలాం అజాద్ స్వాతంత్ర సమరయోధుడు, భారత ప్రభుత్వ మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారన్నారు. ఆసలు పేరు "మోహియుద్దిన్ అహ్మద్" అబుల్ కలాం అనేది ఆయన బిరుదు, ఆజాద్ కలాం పేరు.. ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, బెంగాలి మొదలగు భాషలో, ప్రావీణ్యుడు ఆయన విద్యాభివృద్ధికి ఎన్నో సంస్కరణాలు చేసిన మహెూన్నత వ్యక్తి అని, భారతదేశంలో విద్యాభివృద్ధి చేసిన సేవలను కొనియాడారు. ఆయన సాహిత్యంలో తర్జుమానుల్ ఖురాన్ (ఖురాన్ అనువాదం), అల్–హిలాల్, అల్–బలాగే" అనే పత్రికలు స్థాపించారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టరి పి. లవీన మంజులత, కావల్స్ డిపార్ట్ మెంట్ విభాగ అధిపతి డాక్టర్. హెచ్. నర్సింహులు, తెలుగు విభాగ అధిపతి ఎం హెచ్ నాగభుషం, హిస్టరి విభాగ అధిపతి పవనకుమార్, కళాశాల సూపరింటెండెంట్ రమేష్, కళాశాల ఏఓ. మగ్బుల్ అహ్మద్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** హైదరాబాదులో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన సయ్యద్ అజ్మతుల్లా హుసైనిని జిల్లాకు చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లింగం నాయక్, ఎన్ఎస్ యుఐ నాయకులు మహమ్మద్ అవెజ్ అహ్మద్ , నసీరుద్దీన్, సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కోరారు.

## ఆక్రమ ఇసుక డంప్ సీజ్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఇసుకను తరలించి రహస్య ప్రదేశాల్లో డంపు చేసిన ఇసుకను రెవిన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసినట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు.గురువారం మండల పరిధిలోని గోప్యా నాయక్ తండా కు చెందిన వాల్యా నాయక్ అనే వ్యక్తి సీతారాంపేట్ గ్రామ సమీపంలో గల మన్నే వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించి పర్దిపూర్ గ్రామ శివారులో గల పోల్య నాయక్ తండ సమీపంలో నీ రహస్య ప్రదేశాల్లో 10 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను డంపు చేశారని విశ్వసీయ సమాచారం మేరకు అట్టి ఇసుక డంపులను గుర్తించి తహసిల్దార్ సి. కృష్ణయ్య, ఆర్ఐ శశి కిరణ్ సమక్షంలో సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.అక్రమంగా ఇసుక తరలించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.సీజ్ చేసిన ఇసుకను గోప్యా నాయక్ తండ లోని సిసి రోడ్లకు వాడుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు.

## మొండి బకాయిలను వెంటనే చెల్లించాలి : ఎబివిపి డిమాండ్



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** అఖిలభారత విద్యార్థి పరిషత్ ఎ బివిపి పాలమూరు జిల్లాకేంద్రంలో గురువారం ధర్నా నిర్వహించారు, కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిపోయి వ్యవహరిస్తుందని, విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యాశాఖకు 30% నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం 7% నిధులు కేటాయించడం సిగ్గుచేటు అని, గవర్నమెంట్ కళాశాలలో మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నహాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, పక్కా భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు.లేనియెడల గత ప్రభుత్వాన్ని గద్దె దింపినట్టు కాంగ్రెస్ ప్రభుత్వమును కూడా గద్దె దింపుతామంటూ మండిపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, బలరాం, శివరాం, మహేష్ అక్షయ, విజయలక్ష్మి, అరవింద్, మధు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప బస్సు యాత్ర పోస్టర్ విడుదల



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా బీజేపీ కార్యాలయంలో భారత్ విజయసంకల్ప యాత్ర బస్సు యాత్ర పోస్టర్ ను గురువారం విడుదల చేశారు. వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం మాట్లాడుతూ భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడానికి నరేంద్ర మోడీ మూడోసారి గెలుపొందనున్నాడని ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు 400 సీట్లు పైచిలుకు వస్తుందని దేశ ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా బిజెపి బండారు కుమారస్వామి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ , ప్రవీణ్ , రాయన్న సాగర్, బాలరాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దళారి చేతుల్లో రైతులు మోసపోవద్దు - మార్కెట్ కార్యదర్శి భగవంతు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దళారి చేతుల్లో రైతులు మోసపోవద్దని, రైతులు పండించిన పంటను నేరుగా వ్యవసాయ మార్కెట్ యార్డులోనే విక్రయించాలని మార్కెట్ కార్యదర్శి భగవంతు తెలిపారు. గురువారం మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన వేరుశనగ, కందులు, బెబ్బర్లను పరిశీలించారు, వేరుశనగ గరిష్ట ధర 7319, మోడల్ ధర 6785, కనిష్ట ధర 4504 ధర, అదేవిధంగా కందులు గరిష్ట, కనిష్ట, మోడల్ ధర 9204 ధర, బెబ్బర్లు గరిష్ట, కనిష్ట, మోడల్ ధర 6150 ధర పలికిందన్నారు, మార్కెట్‌కు 159 రైతులు రావడం జరిగిందని, 6060బస్తాలు, 1820.20 క్వింటాళ్లు అయినట్లు కార్యదర్శి భగవంతు పేర్కొన్నారు.

# పదోతరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో గురువారం సేవ్ ఎన్విరాన్మెంట్ అండ్ పబ్లిక్ స్కూల్స్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ముఖ్యవక్తగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్, విశిష్ట అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బాసు నాయక్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీసేన ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ దగ్గర అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడపత్రిక ఆవిష్కరించిన బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ రాజకీయ పార్టీల జెండాలు వేరైనా బీసీలను రాజకీయంగా అణచి వేయడంలో అన్ని పార్టీల ఎజెండా ఒకటేనని అందులో భాగంగానే, చట్టసభలలో బీసీలకు జనాల దామాషా ప్రకారం భాగస్వామ్యం కల్పించకుండా అగ్రకుల పాలకులు అడుగడుగునా అడ్డుకుంటున్నారని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మండిపడ్డారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజవర్గంలో 65శాతం కు పైగా బీసీఓటర్లు ఉన్నా రని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే పార్లమెంట్ సీట్ కేటాయించాలని బీసీ సామాజిక వర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నా అగ్రకుల రాజకీయ పార్టీలకు చెవికి ఎక్కడం లేదని మహబూబ్ నగర్ పార్లమెంటుసీటు ను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ వ్యక్తురేకినని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా 34 సీట్లు కేటాయిస్తామన్నరేవంత్ రెడ్డి 22 సీట్లు కేటాయించి కాంగ్రెస్ పార్టీలోని బీసీలను రాజకీయంగా అంచివేశారని మండిపడ్డారు. బి ఆర్ఎస్,బిజెపి పార్టీలైన సామాజిక సోయి తో పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటునుబీసీ సామాజిక వర్గానికి చెందినవారికే కేటాయించాలని, లేనియెడల బీసీ వ్యతిరేక పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బి సీ శ్రేణులు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీసేన నాయకులు, గద్దె గూడెం రాజు, గొడుగు నర్సిములు, ఎడ్ల రాజు, చెన్నయ్య, మల్లేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి ఎత్తు పెంచేదాకా నిర్మాణం చేపట్టవద్దు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** రాజోలి వడ్డేపల్లి మండల కేంద్రం నుండి రాజోలి మండలం నకు వెళ్లే రహదారిపై జాతీయ రహదారి ఆరు లైన్ల వెళుతున్న రోడ్డు క్రింది బాగాన నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం ఎత్తుపెంచాలని కోరుతూ ఎత్తు పెంచేదాకా నిర్మాణం చేపట్ట వద్దంటూ ఆరు లైన్ల జాతీయ రహదారి అధికారులకు వినతిపత్రం సమర్పించారు.రాజోలి మండలానికి చెందిన పలువురు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ నాయకులు గురువారం బ్రిడ్జి నిర్మాణం సమీపము నందు గంటపాటు ఆరు లైన్ల జాతీయ రహదారి వాహనాలను నిలిపివేసినిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ కర్ణాటక మూడు రాష్ట్రాలను కలుపుతూ వెళ్లే రహదారి అని ఇక్కడి రైతులు ప్రత్తి మిరప వరి సుబాబులు చెరకు తదితర పంటలను విరివిగా పండిస్తారని వాటిని విక్రయించేందుకు లారీలలో తీసుకెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని, ఇబ్బందులు కలగకుండా కొంత మేరకు ఎత్తు పెంచినట్లయితే రాకపోకలకు ఎలాంటి అవాంతరం ఉండదని కోరారు. అందుకు స్పందించిన సంబంధిత అధికారులు బ్రిడ్జి నిర్మాణం దగ్గర కు చేరుకొని రహదారి సూచనల మేరకు మేము నిర్మిస్తున్నామంటూ వారు తెలుపుతూ ఇట్టి విషయము మా పరిధిలో లేదంటూ ఇంతకుముందే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళామని తెలిపారు. కలెక్టర్ ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని అంతవరకు నిర్మాణం చేపట్టమని రహదారి అధికారులైన డీజీఎం జనార్ధన్ డి పి ఎం రవిచంద్ర కాంత్ హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమం విరమించారు. నిరసన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మర్లవీడు గోపాల్, గోవర్ధన్ రెడ్డి, కురువ వెంకటేశ్వర్లు, తూర్పు గార్లపాడు కోదండ రామిరెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, కెవిపిఎస్ నాయకులు రేపల్లె విజయ్ కుమార్, కార్పెంటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం గండీడ్ మండలంలోని రుసుంపల్లి, చిన్నవార్వాల్, పెద్దవార్వాల్, సాలర్‌నగర్, జక్లపల్లి, చెన్నయ్యపల్లి తండా గ్రామాలలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామాలును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుంది అని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలలో ఉచిత కరెంటు, 500 రూపాయలకు సిలిండర్ వారం రోజులలో అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, టిపిసిసి మెంబర్ నరసింహారావు,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న,పిఆర్ ఏఈ రాబర్ట్, ఎంపిటిసి వెంకట్ రామ్ రెడ్డి, నరోత్తం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,మోహన్ నాయక్ ఎస్టి సెల్ అధ్యక్షులు కొట్టనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి వాడకంలో నిబంధనలు పాటించాల్సిందే

## - అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మోహన్ రావు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** బోరుబావుల ద్వారా భూగర్భ జలాలను వినియోగించే పరిశ్రమలు, వాణిజ్య అవసరాలు, వాహన సర్వీసింగ్ సెంటర్లు, వాటర్ ప్లాంట్లు యాజమాన్యాలు ప్రభుత్వం నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్మెంట్ శాఖ ద్వారా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాల ననుసరించి జారీ చేసిన జి.ఓ.నంబర్ 15 నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కార్యాలయంలో భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యులతో ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల అమలు పై సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాల నియంత్రణకు జి.ఓ నంబర్ 15 ద్వారా జారీ చేసిన నిబంధనలు వివరిస్తూ వినియోగదారులు కమర్షియల్ బోర్లకు మీటర్లను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర నీరు, భూమి, చెట్ల చట్టం (వాల్టా చట్టం), 2002లోని సెక్షన్ 45(1) కింద జారీ చేయబడిన తెలంగాణ రాష్ట్ర నీరు, భూమి, చెట్ల నియమాలు, 2004లోని నియమాలు 20,26 ద్వారా అందించబడిన అధికారాలు అమలు చేస్తూ ప్రభుత్వం నిబంధనలు జారీ చేసినట్లు వివరించారు. నీటి వృధాను అరికట్టెందుకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తు నిబంధనలకు విరుద్ధంగా బోర్లు వుంటే వాటిపై జరిమానాలు విధించాలని నిర్దేశించింది. భూగర్భ జల వనరుల శాఖ గ్రామాల్లో పట్టణాలలో, వాటర్ ప్లాంట్లు,బోర్ల యాజమానులకు నిబందనలు పాటించెలా అవగాహన కలిగించాలని అన్నారు. భూగర్భ జలాలు ఉపయోగించే భారీ పరిశ్రమలు, రైస్ మిల్లులు వాటర్ సర్వీస్ సెంటర్లు, వాడే నీళ్ళ పై సెస్ వసూలు చేసేందుకు నోటీసు లను జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కొత్త నీటి చట్టం ప్రకారం నీటి వాడకం ఆధారంగా నిర్దేశిత కాలానికి ప్రభుత్వం రుసుములు నిర్ణయించినట్లు తెలిపారు .గృహాలు, మిషన్ భగీరథ (అర్.డబ్ల్యు.ఎస్) త్రాగు నీటి సరఫరా, సైనిక బలగాలు, వ్యవసాయం తదితర అవసరాలకు మినహాయింపు వర్తిస్తుందని అన్నారు. నీటి ప్లాంట్లు, పరిశ్రమలు, మైనింగ్ ప్రాజెక్టులు, రైస్ మిల్లులు, హోటళ్లు, రిసార్ట్స్, అపార్ట్మెంట్లు, తదితర వాణిజ్య అవసరాలకు వినియోగించే వాటిపై రుసుములను చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నీటి ప్లాంట్లకు 3 ఏళ్లు, మైనింగ్ ప్రాజెక్టులకు 2 ఏళ్లు, అపార్ట్మెంట్ల వారికి 5 ఏళ్లకు అనుమతిస్తారని, రెన్యూవల్ చేయించుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్లలో నీటిని వినియోగించే బోర్లు రూ.10వేలు, నీటి ప్లాంట్లు రూ.14,500, మైనింగ్ ప్రాజెక్టు రూ. లక్ష, పరిశ్రమలకు రూ.14,500, శిక్షణ కేంద్రాలకు రూ.10వేల చొప్పున ప్రభుత్వానికి రుసుమును చెల్లించాలని తెలిపారు నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు ప్రతి కమర్షియల్ బోరుకు తప్పని సరిగా డిజిటల్ ఫ్లో మీటర్ ఏర్పాటు చేసుకోవాలని, రోజు ఎన్ని లీటర్ల నీటిని భూగర్భలంలో నుంచి తోడారో వివరాలు పక్కాగా ఉండాలని,. బోరులోపల భూగర్భ జలం ఎంత ఉందో నీటి మట్టాలను తెలుసు కోవడానికి ఫీజీయో మీటర్ను ఏర్పాటు చేసుకోవాలని.. ఆ మీటర్ ద్వారా నీటి మట్టాల వివరాలను భూగర్భ జల వనరులశాఖకు ప్రతి నెల నివేదిక పంపించాలని, ప్రతి నీటిప్లాంట్ వద్ద ఇంకుడు గుంతను తప్పనిసరిగా నిర్మించాలని, లేకుంటే 5వేల జరిమానా విధించ నున్నట్లు తెలిపారు. కలుషిత నీటిని బయట మురుగు కాలువల్లోకి వదిలేయరాదని, ఈ నిబంధనను పాటించకపోతే రూ.10వేల జరిమానా విధించనున్నట్లు, రోజు ఒక బోరు నుంచి ఎంత నీటిని వినియోగించుకు న్నామో దానిని లాగ్ బుక్లో నమోదు చేయాలని,లేకపోతే రూ.5వేల జరి మానా వాటర్ ట్యాంకర్లకు రిజిస్ట్రే షన్ తప్పనిసరి. లేకపోతే రూ.5వేల జరిమానా విధించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి పి.వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, భూగర్భజల శాఖ డి.డి, రాజేంద్ర కుమార్, పరిశ్రమల శాఖ జి.ఎం. వి.బాబు రావు, రాజాపూర్, బాలానగర్,జడ్చర్ల తహాశీల్దార్ లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవిని ఘనంగా సన్మానించిన కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది





**గద్వాల మేజర్ న్యూస్:** బదిలీలలో భాగంగా వరంగల్ కమిషనరేట్ కు బదిలీ పై వెళుతున్న జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవిని జిల్లా ఎస్పీ రితిరాజ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్ మరియు సిబ్బంది శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏ.ఓ మాట్లాడుతూ గత నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని, అలాగే కార్యాలయ సిబ్బందికి ఎప్పటికప్పుడు విదుల పట్ల బాధ్యతలను గుర్తు చేస్తూ ముందుకు నడిపించారనీ అన్నారు. జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో 7 నెలల పాటు తాము నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని, క్రింది స్థాయి పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిది అని, ముఖ్యంగా శాసన సభ ఎన్నికలను ఏలాంటి చిన్న ఇన్సిడెంట్ జరుగకుండా జిల్లా ఎస్పీ అధ్వర్యంలో ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందామని అన్నారు. పోలీస్ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా ప్రజలు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, సూపరిండెంట్స్ నాగేందర్, నయీం, ఎస్పీ సీసీ లోహిత్, కార్యాలయ సిబ్బంది రవి శంకర్, హనీఫ్, రామి రెడ్డి, అబ్బలం, హన్మంతు, రెహానా, తదితరాలు పాల్గొన్నారు.

## ప్రసాద్ స్కీమ్ పనులను పరిశీలించిన పర్యాటకశాఖ ఎస్పీ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** దక్షిణ కాశి పుణ్యక్షేత్రంలోని రూ 23 కోట్లతో జరుగుతున్న పనులను గురువారం రోజు పర్యాటక శాఖ ఎస్పీ ఈ ఎండి సంయుద్దీన్ డి ఈ ధనరాజ్, సి ఈ వెంకటరమణ లు పరిశీలించారు. ప్రసాద్ స్కీం భవనం నుండి జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం వరకు వేసిన సిసి రోడ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను, అధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఆలయంలో ఐమాక్స్ లైట్లు పార్కింగ్ టైల్స్ డస్ట్ బీన్లు ఏర్పాటు చేసినందుకు అనుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఈవో పురేందర్ కుమార్లు ప్రసాద్ స్కీమ్ అధికారులను కలిసి ఆలయంలో కావలసిన మరిన్ని పనులకు అధికారులు అనుమతులు ఇవ్వాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి కమిటీ మెంబర్ వెంకటనారాయణ రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో కళాశాలను అన్ని విధాల అభివృద్ధి పరిచే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. 1964 లో ప్రారంభించిన కళాశాల కొంత శిథిలావస్థకు చేరుకుందని త్వరలోనే వాటిని పునర్నిర్మాణం చేపట్టి ముందుకు సాగుతామని విద్యార్థులు విద్యలో రాణించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎంతో కృషి చేశారాణి అందువల్లే కొన్ని శిలాఫలకాలపై ఆయన పేరు ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పియులో సిఆర్‌పి పై అవగాహన సదస్సు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ సెల్ మరియు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సిఆర్పి పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ నటరాజ్ మాట్లాడుతూ, జీవితంలో ప్రమాదాలు చెప్పుకొని రావని అకస్మాత్తుగా వస్తాయి వీటిని ఎదుర్కోవడానికి ధైర్యంతో కూడిన శిక్షణ అవసరమని అన్నారు. సదరు ధైర్యం శిక్షణ అనేవి అవగాహన సదస్సుల ద్వారా సాధ్యమవుతాయని తెలిపారు డా :మన్నెమోని కృష్ణయ్య పాల్గొని ప్రథమ చికిత్స పై అవగాహన కలిగి ఉండటంలో సరైన సమయంలో సరైన నిర్ణయంతో విలువైన ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. సిపిఆర్ అంతర్జాతీయ శిక్షకులు రమణ ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించారు .వ్యక్తికి గుండె నొప్పి చికిత్స పై అవగాహన కల్పించారు. 20 నిమిషాలలో చేసే ప్రక్రియలను చూపించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్చే ప్రథమ చికిత్స చేసి విధానాలను వర్కుషాపు లాగా ప్రాక్టీస్ చేయించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్ నటరాజ్, రమణ, బాబుల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, వయిస్ ప్రిన్సిపల్ విభాగ్యతిపతులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణపై డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ప్రిన్సిపల్, డాక్టర్ కి ప్రవీణ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హర్షం వ్యక్తపరిచారు.

## స్వామివారి ఉత్సవాలకు అంకురార్పణ



పందిరిపూజ, కల్యాణోత్సవం, హొమం, అభిషేకం, పూజ కార్యక్రమాలకు, విశేష పూజలతో మొదలైన భక్తుల సందడి. అలంపూర్ తాలూక ఐ జ పట్టణంలో శ్రీ శ్రీ కట్టకింద తిమ్మప్ప స్వామి వారి ఆలయంలో పందిరి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం విశేష పూజ కార్యక్రమం తో పాటు భక్తులు స్వామి వారికి పందిరి పూజా కార్యక్రమం నిర్వహించారు .ఈనెల 24 వ తారీఖున స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆల కమిటీ సభ్యులు తెలియజేశారు. శుక్రవారం రోజు రాత్రి స్వామి వారి కళ్యాణం జరుగునని తెలియజేశారు. శనివారం విశేషాపూజ ల తోపాటు హొమం మరియు సాయంత్రం రథోత్సవ కార్యక్రమం భక్తుల సమక్షంలో జరుగునని, ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## సూపర్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ లో ఒక ప్రైవేటు సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఛైర్మన్ లకు సూపర్ మార్కెట్ యాజమాన్యం శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం సూపర్ మార్కెట్లో వస్తువులను పరిశీలించారు. మొట్ట మొదటిగా ఎమ్మెల్యే కొనుగోలు బోణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్, కౌన్సిలర్స్ నరహరి గౌడ్, కృష్ణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్ రఘువర్ధన్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, పవన్ యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగవరం పీఏసీఎస్‌లో అవిశ్వాసం

**వనపర్తిప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని నాగవరం పీఏసీఎస్ పాలకవర్గంపై అవిశ్వాస తీర్మానం అంశం తెరపైకి రావడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటీవల మెజార్టీ డైరెక్టర్లు డీసీఓ రఘునందరావును కలిసి లిఖితపూర్వకంగా లేఖ అందజేశారు. దీంతో మార్చి 7వ తేదీన గురువారం నాగవరం పీఏసీఎస్ లో అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. డైరెక్టర్లతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ లకు నోటీసులు జారీ చేశారు. 2/3వ వంతు డైరెక్టర్ల మద్దతు ఎవరికి ఉంటే వారే పాలకపగ్గాలు చేపట్టే అర్హత వస్తోంది. అయితే ఈ విషయంపై డైరెక్టర్లను వివరణ కోరగా అవిశ్వాసంపై సభ్యులకు నోటీసులు జారీ అయినట్లు తెలిపారు. అయితే నిన్నటి మొన్నటి వరకు వనపర్తి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం అంశం స్థానికంగా చర్చనీయంశంమై సద్దుమణిగిన సంగతీ తెలిసిందే.

## హైనా దాడిలో పాడి ఆవు మృతి



**వంగూర్ మేజర్‌న్యూస్.** అడవి జంతువు హైనాదాడిలో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బయ్యం శ్రీనివాసులు తన పాడి ఆవును బుధవారం రాత్రి తన పొలంలోని పశువుల పాక వద్ద కట్టేసి రావడం జరిగింది. గురువారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లి చూడగా ఆవు చనిపోయి ఉంది. ఆవును గుర్తు తెలియని జంతువు దాడి చేసి చంపినట్లుగా గమనించారు. ఆవు మృతి పై అటవీశాఖ అధికారిని వెంకటరమణి ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి ఆవును చంపింది హైనాగా తేల్చారు. ఇట్టి సంఘటనతో ఈ ప్రాంత రైతాంగానికి భయాందోళన నెలకొంది.ఆవు విలువ లక్ష రూపాయలు ఉంటుందని రైతు శ్రీనివాసులు రోదిస్తూ తెలిపారు. పాడి ఆవు చనిపోవడంతో జీవనాధారం కోల్పోయానని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహిళా అనిత(33)భర్తతో గొడవ పడి మనస్తాపం చెంది పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందడం ఆ కుటుంబం తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయింది.అనిత మృతి పట్ల ఆమె తల్లి ఈదమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించింది.తల్లి ఈదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభిషేక్ రెడ్డి తెలిపారు.

## ఈనెల 24న భారత్ విజయసంకల్ప యాత్ర ప్రారంభం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఈనెల 24న భారత్ విజయసంకల్ప యాత్ర వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రారంభమవుతుందని రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో భారత్ విజయ సంకల్ప బస్సు యాత్ర ను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ జ్యోతిరమణ, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, ప్రధాన కార్యదర్శులు అశ్విని, రాధ, కవిత, కార్యదర్శి సరోజ పాల్గొన్నారు.

# అభివృద్ధి పైనే దృష్టి పెట్టండి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అభివృద్ధి పైనే ఈ ఒక్క సంవత్సరం దృష్టి పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో జరిగిన వార్షిక బడ్జెట్, పురపాలక సంఘం యొక్క సాధారణ సమావేశాల కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ బడ్జెట్ ను ఉన్నతంగా రూపకల్పన చేసారని ఆయన చెప్పారు. గత నాలుగు సంవత్సరాలు అభివృద్ధి కి దూరంగా ఉన్న కాలనీలను, స్లామ్ ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పార్టీలకు అతీతంగా వార్డులలో అవసరమైన మేర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి, పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కౌన్సిలర్లను ఆయన సూచించారు. ఇప్పటికీ కొన్ని కాలనీలు పూర్తిగా అభివృద్ధికి దూరం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పేదలు, దినసరి కూలీ పనులు చేసి బ్రతుకుతున్న పేదల కాలనీ లోని ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని, పేదల కాలనీ ల్లో సానిటేషన్ వ్యవస్థ ను మరియు ఆరోగ్య వ్యవస్థ పైన దృష్టి సారించాలని ఆయన సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన ప్రపోజల్ ను ఇప్పటికే పంపించడం జరిగిందని, వీలైనంత త్వరలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను తీసుకుని కేంద్ర అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ ని కలిసి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని, మహబూబ్ నగర్ కు అమృత్ పథకం కింద రావాల్సిన నిధులు కూడా తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొన్ని కాలనీలు మాత్రమే అభివృద్ధి జరిగాయని, మీమీ కాలనీ ల్లో సిసి రోడ్డులు, డ్రైనేజీ లు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి, కావాల్సిన అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేయాలని ఆయన సూచించారు. చాలా సంవత్సరాల తర్వాత వార్డుల సమస్యలను అధికారుల దృష్టికి, చైర్మన్ దృష్టికి, మా దృష్టికి తీసుకొని రావడం సంతోషంగా ఉంది అని, దీనిని బట్టి అభివృద్ధి లో సమతుల్యం లోపించింది అని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మున్సిపాలిటీ కి వచ్చే ప్రతి పైసా సక్రమంగా ఖర్చు చేసేందుకు కౌన్సిల్ బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. న్యూ మోతినగర్, అంబేద్కర్ కాలనీ ల్లో పేదవారు నివసిస్తున్న బస్తీలు, కాలనీలు, స్లమ్ ప్రాంతాల్లో అభివృద్ధి కి కలిసి సహకరించాలని ఆయన కోరారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో ప్రజలకు ఏఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి, ఈ ఒక్క సంవత్సరం చాలెంజ్ గా తీసుకుని, మున్సిపాలిటీ ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. నూతన పాలక వర్గం అందరి సూచనలను, సలహాలను తీసుకొంటుందని, అందరూ కలిసి సమిష్టిగా కృషి చేసి, మహబూబ్ నగర్ అభివృద్ధికి కృషి చేసి కలిసి కట్టుగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం 100కోట్లు ఇస్తున్నాం అని పేపర్లను ఇచ్చింది తప్ప, చిల్లీ గవ్వ కూడా మంజూరు చేయలేదు అని ఆయన చెప్పారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయానని, ఆ విషయంపై ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రివ్యూ చేయడం జరిగింది అని నాడు ముఖ్యమంత్రి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇస్తున్నట్లు మోసం చేసింది అని ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీకి రావాల్సిన టాక్స్ ను వసూలు చేయాలని, మన మున్సిపాలిటీ టాక్స్ ను ఆధారంగానే ప్రభుత్వ నిధులు మంజూరు అవుతాయి అని అందుకే పెండింగ్ లో ఉన్న టాక్స్ ను వసూలు చేయాలని ఆయన సూచించారు. భవిష్యత్తు లో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తే బాగుంటుందో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఏలాంటి భేషజాలకు పోకుండా అభివృద్ధి కి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు తప్పకుండా అవసరం, కాబట్టి ఖచ్చితమైన ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తే అభివృద్ధి కి సంబంధించి ఆర్థిక సహకారం అందుతుంది అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మౌఖిక ఆదేశాను సారం, ఈ సందర్భంగా 2024-25 సంవత్సరం లో కాంట్రాక్టర్ తైబజార్ వసూలు చేయరాదని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ మున్సిఫల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మెన్ షబ్బీర్ అహ్మద్, బిఆర్ఎస్ కో.లీడర్ కట్టా రవికిరణ్ , బిజెపి కో. లీడర్ అంజయ్య యంఐయం కో.లీడర్ సాధుతుల్లా మరియు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు అధికారులు అనధికారులు పాల్గోన్నారు.

## భారత్ మాల బాధితులకు న్యాయం చేయాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న



**మక్తల్, మేజర్‌న్యూస్:** మక్తల్,నారాయణపేట నియోజకవర్గాల పరిధిలోని 56 కిలోమీటర్ల మేర నిర్మాణం అవబోతున్న భారత్ మాల జాతీయ రహదారి భూ బాధిత రైతులకు బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించి న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని భారత మాల బాధితులూ కలిసి వ్లిప్తి చేశారు. గురువారం నాడు నారాయణపేట జిల్లా భారత్ మాల భూ బాధిత రైతులు కూనంనేని సాంబశివరావుని కలిసి తమ గోడుని వెళ్ల బోసుకుని, తమకు న్యాయం జరిగేలా చూడాలని హిమాయత్ నగర్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కూనంనేనికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మరికల్, జక్లేరు, మక్తల్, మాగనూరు, టై రోడ్డు. వాసవినగర్‌ల, గుండా 56 కిలోమీటర్ల పరిధిలోని 19 గ్రామాల రైతులూ/ప్లాట్ల యజమానులూ పేదల భూమిని సేకరించిన కేంద్ర ప్రభుత్వము నష్టపరిహారం ఇవ్వడంలో మాత్రం తీవ్ర జాప్యము, నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన అన్నారు.ఆల్రెడీ గతం నుంచే జాతీయ రహదారిగా ఉన్న గోవా టు హైదరాబాద్ రోడ్డుకు భారత మాల ట్యాగ్ తగిలించి ఈ ప్రాంతంలో కోటిన్నర రెండు కోట్ల రూపాయల విలువ ధర పలికే భూములకు అధికారులు 4, 5 లక్షల రూపాయల పరిహారం 30, 40 వేల రూపాయలకు గజం ధర పలికే ప్లాట్లకు అతితక్కువ ధర ఇస్తామనడం ఎంతవరకు సమంజసమైనదని కొండన్న ప్రశ్నించారు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తగిన భూ నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను సంవత్సరాల తరబడి ఇబ్బందులకు గురిచేస్తూ ఇవ్వాలనుకూన్న అరకొర నష్ట పరిహారాన్ని కూడా ఇవ్వకుండా చట్ట విరుద్ధంగా, అన్యాయంగా కోర్టుకెళ్లడం హాస్యాస్పదమూ... దారుణమైన విషయమని , కేంద్ర ప్రభుత్వ అధికారుల ఆ చర్య భారత భూ నష్టపరిహార చట్టానికే విరుద్ధమైనదని ఆయన అన్నారు.ఇప్పటికైనా నారాయణపేట జిల్లా భారత్ మాల భూ భాదిత రైతులూ/ ప్లాట్ల యజమానులకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కొండన్న డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు ఎం బాల నరసింహ, సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న, భారత్ మాల భూ బాధితులు రంకుల రాం లింగమ్, ప్రసాద్, సతీష్, రాఘవేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్‌లపై శిక్షణ

**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్,సీపీఆర్ చికిత్స కార్యాక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ హాజరయ్యారు.వైఆర్సి స్టేట్ కోఆర్డినేటర్ రమణ విద్యార్థినులకు శిక్షణను ఇచ్చారు. అధిక రక్తపోటు అల్ప రక్తపోటు హార్ట్ ఎటాక్ స్నేక్ బైట్ అయినప్పుడు పేషెంట్ కు ఏ విధమైనటువంటి ప్రథమ చికిత్స ఇవ్వాలో వివరంగా డెమో ద్వారా చెప్పారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంగాధర్, వై ఆర్ సి కోఆర్డినేటర్ రాజేశ్వరి, బాబుల్ రెడ్డి, అశ్విన్ చంద్రశేఖర్, శ్రీవాణి పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు బీఆర్ఎస్ నాయకులు కంకంటి కృష్ణయ్య యాదవ్ కుమారుడు చంద్రశేఖర్ వధూవరులను మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగామరో వివాహ వేడుకలో వడ్ల వెంకటయ్య కుమారుడు రవికుమార్, కొలుముల అంతయ్య కుమారుడు రమేష్ ముదిరాజ్ వివాహ మహోత్సవంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొని వదువరులను ఆశీర్వదించారు.

## గోపన్ పల్లిలో ఐఎస్‌హెచ్‌ఎల్ బాత్రూంలు పరిశీలన : ఎంపిడివో శ్రీనివాసులు



**దేవరకద్ర మేజర్‌న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో గురువారం నాడు స్థానిక మండల. ఎంపీడీవో.శ్రీనివాసులు ఈవోపీఆర్డి అధికారులు కలిసి గ్రామంలోని నిర్మించుకున్నటువంటి ఐ ఎస్ హెచ్ ఎల్ బాత్రూమ్లను గ్రామంలో తిరుగుతూ వారు పరిశీలించారు. అనంతరం వారు. మాట్లాడుతూ గ్రామములోని నూతనంగా బాత్రూమ్ ఏర్పాటు చేసుకున్న వాళ్లకు బిల్లులు చెల్లిస్తామని. అన్ని రకాలుగా వెరిఫికేషన్ చేసి అందిస్తామని వారు తెలిపారు.

## వ్యక్తి కనబడుటలేదు : పోలీసులకు ఫిర్యాదు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి సంగెం రాములు వయసు 80సంవత్సరాలు కనబడుటలేదు అని అతని కొడుకు మల్లేష్ పోలీసులకు సంప్రదించి ఆచూకీ కోసం ఫిర్యాదు చేశారు. ఇంట్లో గొడవ పడి మంగళ వారం వెళ్లి పోయారు ఎక్కడ చూసినా కనబడుటలేదు అని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగసానిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా బాధ్యతలు వ్యవహరించడం పాఠశాల విద్యార్థులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం పాత్రలో శ్రీవల్లి, కలెక్టర్ గా రాంచరణ్ తేజ, డీఈవోగా శైలజ, హెచ్ఎం పాత్రగా వ్యవహరించిన శ్రీవల్లి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు మంచి లక్షణాలు క్రమశిక్షణ భవిష్యత్తులో నలుగురికి విద్య నేర్పే విధంగా ఉపాధ్యాయుని యొక్క గొప్ప సంకల్పమని తెలిపారు. వీరితోపాటు 11 మంది ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేష్, రాధా, వెంకటేశ్వర్లు, శ్రీధర్ ,సుధాకర్, శ్రీనివాసులు, న్యాయ నిర్ణేతగా ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలి

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి - పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు





**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఖిల్లా గణపురం మండలంలోని గట్టుకాడుపల్లి ఆంజన గిరి క్షేత్రంలో స్వయంభుగా వెలిసిన అలవేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం ఆలయ పూజారులు వైభవంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారిని కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు ఆలయానికి తరలిరావడంతో ఆలయం సందడిగా మారింది. ఆలయం ఆవరణంలో 21 మంది పూజార్ల మంత్రోచ్చారణలు మంగళ వాయిద్యాల మధ్య పూజారులు పూలదండలతో ప్రత్యేక సంప్రదాయ నృత్యాలు చేస్తూ స్వామి వారి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుష్ప యాగం కోసం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేకంగా అలంకరించిన బుట్టల్లో పూలను సేకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పుష్ప యాగానికి పూలను తీసుకువచ్చారు. భక్తుల పాపాలను స్వామి హరించడానికి పుష్ప యాగం చేస్తారని పూజారులు తెలిపారు. స్వామి వారి ముందు పుష్పాలు ఉంచడానికి భక్తులు పోటీ పడ్డారు. అనంతరం వెంకటేశ్వర స్వామి పుష్పరథం పై ఊరేగించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి పూజారులచే తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులకు పూజారులు కండువాలతో ఘనంగా సత్కరించారు. స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంజనగిరి క్షేత్ర వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీ ఇచ్చారు . బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయం ఆవరణంలో భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## జిల్లా కీర్తిని ఖండాంతరాలకు వ్యాప్తి చేయాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** జిల్లా కీర్తిని ఖండాంత రాల కు వ్యాప్తి చేయాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మైదానంలో మహబూబ్ నగర్ జిల్లా నుంచి రంజీ జట్టు కు ప్రాతినిధ్యం వహించిన గణేష్ కు, హైదరాబాద్ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అండర్ 23 లో రాష్ట్ర జుట్టు స్థాయి లో ఆడిన అరుణ్ కుమార్ కు జరిగిన సన్మాన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఇరువురిని ఘనంగా సన్మానించి అనంతరం మాట్లాడుతూ పేరుకు మాత్రమే మహబూబ్ నగర్ జిల్లా వెనుకబాటు తనం కనిపిస్తుంది అని, మనలో దాగిన నైపుణ్యాన్ని వెలికితీస్తే క్రికెట్ లోనే కాకుండా ప్రతి క్రీడలో మహబూబ్ నగర్ మొదటి స్థానంలో నిలుస్తుంది అని ఆయన చెప్పారు. గణేష్ అరుణ్ గుర్తు పెట్టుకోవాలి ఈ రోజు నుంచే మీ ప్రయాణం ప్రారంభించాలి అని, మిగతా విషయాలను వదిలి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం వచ్చింది అంటే అది నిజంగా అదృష్టమే అని ఆయన చెప్పారు. ఇప్పటినుండి శ్రమ ఎక్కువ చేయాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ క్రికెట్ అభివృద్ధికి , స్టేడియం నిర్మాణం కోసం బిసిసిఐ కి హెసిఎ నుంచి ప్రపోజల్స్ పోయాయని వీలైనంత త్వరలో మనకు బిసిసిఐ నుంచి భారీ గా నిధులు వస్తాయని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ క్రీడలకు అన్నివిధాలా అండగా ఉంటా అని ఆయన హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వివక్షకు గురైంది అని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది అని, ఇప్పుడు క్రీడలకు ప్రజా ప్రభుత్వం సహకరిస్తుంది అని, క్రీడాకారులకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మీరు ఎదగడమే కాదు మహబూబ్ నగర్ యువతకు రోల్డ్ మాడల్ గా మీరు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, యం.రాజశేఖర్, సురేష్, అశోక్, వజాయత్, గద్వాల శ్రీను, కోచ్ లు అబ్దుల్లా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ నాయక్ జన్మదిన వేడుకలు - పలు సేవా కార్యక్రమాల్లో రాణిస్తున్న నారాయణ





**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడ సింగమ్మ గూడ, సింగమ్మగూడ గ్రామపంచాయతీకి చెందిన రాజాపూర్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నారాయణ నాయక్ జన్మదిన వేడుకలు తన మిత్రులు గురువారం ఘనంగా నిర్వహించారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు నారాయణ నాయక్ ఇందులో భాగంగా గురువారం ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా రంగారెడ్డి గూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 8 కుర్చీలను బహుకరించారు. అలాగే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పలు స్నాక్స్ ను అందించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నారాయణ నాయక్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జడ్చర్లలోని శ్రీ సత్యేశ్వర సేవా వృద్ధాశ్రమంలో మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహించడంతో ఆశ్రమ నిర్వాహకులు నారాయణ నాయక్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విదార్థులే ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతులకు సంబంధించిన విషయాలను చక్కగా బోధించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయురాలుగా బి. మమత, ఉపాధ్యాయులుగా బి.మహధర్, కె. తేజు, జి.కోమలి, అభిరావు, జె.కోమలి, నిర్మల, పుష్పలత, తేజస్, విఘ్నేశ్వర్ తదితరులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాలలో జరుగుతున్న స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ మాజీ సర్పంచ్ శారద ఆశన్న నాయుడు, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మి గంగన్న, పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్ పర్సన్ పాపమ్మ, మాజీ వార్డు మెంబర్ కృష్ణయ్య లు పాఠశాలను సందర్శించి విద్యార్థి ఉపాధ్యాయులు తరగతి గదులలో పిల్లలకు పాఠాలు బోధించే తీరుతెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

